**డా॥వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయము**

వెంకట్రామన్నగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101,

మెమో నెం.3545/COE/A2/2022 తేది:12-01-2023

**HORTICET-2022 ద్వారా బి.యస్సీ (హానర్స్.) హార్టికల్చర్ కోర్సులో**

**ప్రైవేట్ (అఫ్లియేటెడ్) కళాశాలలో సీట్ల కేటాయింపు నిమిత్తం మూడవ మరియు ఆఖరి కౌన్సిలింగ్ నిర్వహించుటకు ప్రకటన**

2022-23 విద్యా సంవత్సరమునకు బి.యస్సీ(హానర్స్.) హార్టికల్చర్ కోర్సులో **HORTICET-2022** ద్వారా ప్రైవేటు కళాశాలలో ప్రవేశము కొరకు **"మూడవ మరియు ఆఖరి కౌన్సిలింగ్"** ది. 17.01.2023, 01.30 గంటలకు **"మీటింగ్ హాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు, డా॥వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయము, వెంకటరామన్నగూడెం - 534 101, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్"** నందు నిర్వహించబడును. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో కౌన్సిలింగ్‌కు వ్యక్తిగతంగా హాజరుకావలెను.

ప్రైవేటు (అఫ్లియేటడ్) కేటగిరి వారిగా ఖాళీ సీట్లు వివరములు:

| | |
|---|---|
| UR-GENERAL | = 03 |
| AU-SC-WOMEN | = 01 |
| AU-EWS-GENERAL | = 01 |
| AU-EWS-WOMEN | = 01 |
| SVU-EWS-GENERAL | = 01 |

***విద్యార్థులకు సూచనలు :***

1. HORTICET-2022 లో ఉత్తీర్ణులు అయిన వారు అందరూ అర్హులే. మొదటి మరియు రెండవ కౌన్సిలింగ్స్‌కు వచ్చి Waiting List లో వున్న వారికి మెరిట్ ఆధారంగా ప్రాధాన్యత ఇవ్వబడును.
2. ఈ కౌన్సిలింగ్‌లో అర్హతపొందిన వారు ఆరోజునే ఫీజు చెల్లించి ప్రవేశము పొందగలరు.
3. **ఈ దిగువ తెలుపబడిన ఒరిజనల్ సర్టిఫికెట్స్ (తత్సంబందిత వారు) తప్పని సరిగా కౌన్సిలింగ్‌నకు తీసుకురావలెను.**
   - అ) ధృవీకరంచబడిన పదవతరగతి & డిప్లొమా కోర్సు ఉత్తీర్ణతా ధృవ పత్రము.
   - ఆ) వెనుకబడిన తరగతులు, ఎస్.సి. మరియు ఎస్.టి., వారు అందుకు సంబంధించిన సామాజిక స్థాయి ధృవీకరణ పత్రం.
   - ఇ) ఆర్థికంగా వెనుకబడినవర్గ అభ్యర్థులకు (EWS), G.O.Ms.No.39, dt.30.07.2019 of Higher Education Department, Govt. of Andhra Pradesh) సంబంధిత సర్టిఫికెట్ (2022-23).
   - ఈ) ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (TC) (డిప్లొమా కోర్సునకు సంబందించినవి)
   - ఉ) స్టడీ సర్టిఫికెట్ (డిప్లొమా కోర్సునకు సంబందించినవి)
   - ఊ) ప్రవర్తనా సర్టిఫికెట్స్ (డిప్లొమా కోర్సునకు సంబందించినవి)
   - ఋ) స్వాభావికమైన ప్రతిబంధక (ఫిజికల్లీ చాలెంజ్‌డ్) (Saderam Certificate) సర్టిఫికెట్ (తత్సంబందిత వారు)
   - ౠ) ఎన్.సి.సి. సర్టిఫికెట్ (తత్సంబందిత వారు)
   - ఎ) 2సెట్ల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు (with attestation).
4. ప్రవేశార్హత పొందిన వారు ఈ క్రింది విధంగా ఫీజులు చెల్లించవలెను:
   1) ప్రైవేటు ఉద్యాన కళాశాలలో ప్రవేశార్హత పొందిన వారు సీటు కేటాయించిన ప్రైవేటు ఉద్యాన కళాశాలలో కౌన్సిలింగ్ రోజున రూ.54,802/- (1st semester Fee) లు చెల్లించవలెను.
   2) ఉద్యాన కళాశాలలో ప్రవేశార్హత పొంది అడ్మిషన్ ప్రక్రియ ముగియక ముందు అభ్యర్థి తన సీటు రద్దు చేసుకొనిన యెడల జనరల్ మరియు బి.సి కేటగిరి అభ్యర్థులు రూ.3,550/-లు మరియు ఎస్.సి., ఎస్.టి. కేటగిరి అభ్యర్థులు రూ.1,775/ లు చెల్లించవలెను మరియు మిగిలిన సొమ్మును తిరిగి కాలేజి నుండి పొందగలరు.
   3) ఉద్యాన కళాశాలలో ప్రవేశార్హత పొంది అడ్మిషన్ ప్రక్రియ ముగిసిన తరువాత అభ్యర్థి తన సీటు రద్దు చేసుకొనిన యెడల సీటు రద్దు నిమిత్తం జనరల్ మరియు బి.సి కేటగిరి అభ్యర్థులు రూ.3,550/- మరియు ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులు రూ.1,775/-లు ఫీజు చెల్లించవలెను మరియు ఏవిధమైన ఫీజు వాపసు ఇవ్వబడదు.
5. ఉద్యాన కళాశాలలో ప్రవేశార్హత పొందిన వారి ఒరిజనల్ సర్టిఫికెట్స్ అన్నీ వారికి నిర్ణయించిన కళాశాల వారు పరిశీలన అనంతరము విద్యార్థి తిరిగి పొందవచ్చును. కనుక వాటికి సంబంధించిన (అటెస్టెడ్ జిరాక్స్) కాపీలు కళాశాల వారికి ఇవ్వవలెను.
6. అభ్యర్థులు తమ సొంత ఖర్చుతో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలి.
7. వారికి నిర్ణయించిన పిలుపు తేదీ మరియు సమయంలో రాని ఎడల తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించబడదు.
8. అత్యవసరమైనప్పుడు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

7382633640 / 949092203

బి.శ్రీనివాసులు
రిజిస్ట్రారు